TG/TEL/25/A3731

# నిజం
దృష్టి తెలుగు న్యూస్

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాదాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-114 | పేజీలు:-4 | శుక్రవారం 03-04-2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## నాటో నుంచి వైదొలుగుతాం



అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. నాటో కూటమి నుండి అమెరికా తప్పుకోవడాన్ని తాను తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు ఆయన హింట్ ఇచ్చారు.

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. నాటో కూటమి నుండి అమెరికా మిగతా 2లో

## 35 దేశాలతో "హార్ముజ్" సమావేశం..





గత నెల రోజులుగా జరుగుతున్న ఇరాన్ యుద్ధం ఇప్పుడు తీవ్ర స్థాయికి చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

గత నెల రోజులుగా జరుగుతున్న ఇరాన్ యుద్ధం ఇప్పుడు తీవ్ర స్థాయికి చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. నాటో దేశాలు అమెరికాకు సహకరించకపోయినా, గల్ఫ్ లోని మిగతా 2లో

## 'రాబోయే నెలలు మాములుగా ఉండవు'



పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న యుద్ధ ప్రభావం ఇప్పుడు ప్రపంచంలోని ఇతర దేశాలపై స్పష్టంగా కనిపిస్తోంది.

పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న యుద్ధ ప్రభావం ఇప్పుడు ప్రపంచంలోని ఇతర దేశాలపై స్పష్టంగా కనిపిస్తోంది. రాబోయే నెలలు సులభంగా ఉండవని ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి మిగతా 2లో

### తెలంగాణ పోరాటంలో 369మందిని
## కాంగ్రెస్ కాల్చి చంపింది



- అమరావతి చట్టబద్ధత బిల్లుకు తెలంగాణ బీజేపీ మద్దతు
- లోక్ సభలో ప్రవేశపెట్టి అమరావతి చట్టబద్ధత బిల్లుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.
- తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ మెడలు వంచి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు.

లోక్ సభలో ప్రవేశపెట్టి అమరావతి చట్టబద్ధత బిల్లుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విభజన అంశాన్ని ప్రస్తావించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ మెడలు వంచి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు. మిగతా 2లో

### వచ్చే మూడేళ్లలో మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల
# వడ్డీ లేని రుణాలు

**ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికపైరేపటి నుంచి గ్రామ సభలు**

**290 కోట్ల జీరో టికెట్లు.. రూ.10 వేల కోట్లు ఆదా**


**రాష్ట్రవ్యాప్తంగా ఒకే తరహాలో గ్రామసభలు నిర్వహించాలి**

- ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ ఎన్ని సవాళ్లు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి చూపుతుందని, దానికి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకమే నిదర్శనమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.
- ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ వసతి మొదలైన తర్వాత జీరో టికెట్ల మొత్తం రూ.10 వేల కోట్ల మైలురాయిని చేరుకున్న నేపథ్యం సాయంత్రం ప్రజాభవన్‌లో మహిళా సంఘాల సభ్యులతో ప్రభుత్వం అభినందన సభ ఏర్పాటు చేసింది.
- కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే, బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణ వసతి పథకాన్ని ప్రారంభించిందని, దాని రూపంలో ఇప్పటి వరకు 290 కోట్ల ప్రయాణాలతో మహిళలు ఆదా చేసుకున్న మొత్తం రూ.10 వేల కోట్లకు చేరుకోగా, అంతేమొత్తాన్ని ఆర్టీసీకి ప్రభుత్వం అందజేసి దాన్ని ఆదుకుందని తెలిపారు.
- వచ్చే మూడేళ్లలో మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చే దిశగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని, వీలైతే ఈ మొత్తాన్ని రూ.లక్షన్నర కోట్లకు చేరుస్తామని ప్రకటించారు.



ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ ఎన్ని సవాళ్లు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి చూపుతుందని, దానికి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకమే నిదర్శనమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ వసతి మొదలైన తర్వాత జీరో టికెట్ల మొత్తం రూ.10 వేల కోట్ల మైలురాయిని చేరుకున్న నేపథ్యం సాయంత్రం ప్రజాభవన్‌లో మహిళా సంఘాల సభ్యులతో ప్రభుత్వం అభినందన సభ ఏర్పాటు చేసింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే, బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణ వసతి పథకాన్ని ప్రారంభించిందని, దాని రూపంలో ఇప్పటి వరకు 290 కోట్ల ప్రయాణాలతో మహిళలు ఆదా చేసుకున్న మొత్తం రూ.10 వేల కోట్లకు చేరుకోగా, అంతేమొత్తాన్ని ఆర్టీసీకి ప్రభుత్వం అందజేసి మిగతా 2లో

### ప్రజా సమస్యలపై మాత్రం తమ పార్టీ పక్షాన పోరాటం చేస్తూనే ఉంటాం



- మావోయిస్టులు మా రక్తమే
- కమ్యూనిజం ఉన్నంత వరకు మావోయిజాన్ని అంతం చేయలేరని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.
- అర్బన్ నక్సల్స్ పేరుతో మేధావులను ఇబ్బంది పెడితే తాము చేసిన చట్టాలే తమక ఉరితాడు అవుతుందని హెచ్చరించారు.
- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా న్యాయవ్యవస్థను బెదిరించేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

కమ్యూనిజం ఉన్నంత వరకు మావోయిజాన్ని అంతం చేయలేరని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.అర్బన్ నక్సల్స్ పేరుతో మేధావులను ఇబ్బంది పెడితే మిగతా 2లో

### ఆయా జిల్లా కలెక్టర్లు పోర్టల్ నిర్వహణపై
# ప్రత్యేక దృష్టి సారించాలి

**భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం: పొంగులేటి**

- రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు రెవెన్యూ శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.
- ఇందులో భాగంగా రైతులకు పారదర్శకంగా, సులభతరమైన సేవలు అందించడానికి ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను తయారు చేశామన్నారు.



రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు రెవెన్యూ శాఖలో విప్లవాత్మకమైన మిగతా 2లో

### ఐటీ రిటర్న్స్ దాఖలు చేస్తే రేషన్ కార్డు కట్!



ఉద్యోగాలు దక్కకుండా అడ్డంకులు

ఎత్తున పోరాటం చేస్తాం

బాలింతలకు డబ్బులు

కిట్‌లు బంద్ చేశారు

ఐటీఆర్ ఫైల్ చేసిన వారి రేషన్ కార్డులను ప్రభుత్వం రద్దు చేయాలని చూస్తోందని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు.

ఐటీఆర్ ఫైల్ చేసిన వారి రేషన్ కార్డులను ప్రభుత్వం రద్దు చేయాలని చూస్తోందని మిగతా 2లో

### పశ్చిమాసియా పరిణామాలపై
# రాజకీయ లబ్ధి కోసం పాకులాట

**కాంగ్రెస్.. రాజకీయ రాబందు**

- వదంతులతో ప్రజల్లో భయాందోళనల సృష్టి: మోదీ
- అస్సాం అసెంబ్లీ ఎన్నికల సమరంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రచార పర్వాన్ని హోరెత్తించారు.
- 'ఈ ఎన్నికలు కేవలం విజయం కోసం కాదు వికసిత భారత్ నిర్మాణం కోసం జరుగుతున్న ప్రజా తీర్పు' అంటూ గోగాముఖ్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన పేర్కొన్నారు.
- అస్సాంలో ఎన్‌డీఏ కూటమి వరుసగా మూడోసారి జయకేతనం ఎగురవేసి, ఘనమైన 'హ్యాట్రిక్' నమోదు చేయడం ఖాయమని మోదీ ధీమా వ్యక్తం చేశారు.



అస్సాం అసెంబ్లీ ఎన్నికల సమరంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రచార పర్వాన్ని హోరెత్తించారు. 'ఈ ఎన్నికలు కేవలం విజయం కోసం కాదు వికసిత భారత్ నిర్మాణం కోసం జరుగుతున్న ప్రజా తీర్పు' అంటూ గోగాముఖ్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన పేర్కొన్నారు. మిగతా 2లో

### హ్యామ్ రోడ్స్‌లో కాంగ్రెస్
## రూ.8 వేల కోట్ల స్కాం



- రోడ్ల అభివృద్ధి పేరిట తీసుకొస్తున్న కొత్త విధానం హ్యామ్ రోడ్స్ లో రూ.8 వేల కోట్ల స్కాం జరుగుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు.
- వేల కిలోమీటర్ల హ్యామ్ మోడల్ రోడ్లకు రూ. 13 వేల కోట్లతో టెండర్ల పిలిచి మొబిలైజేషన్ క్రింద 10 శాతం రూ. 13 వందల కోట్లు ముందే ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యిందని ఆరోపించారు. మిగతా 2లో

### కేరళ ఎన్నికల కోసం
# అసెంబ్లీ ముగింపు

**చర్చించకుండా పారిపోయారు: హరీశ్‌రావు**

**అవినీతి మంత్రిని కాపాడేందుకు డైవర్షన్**

**హేట్ స్పీచ్ బిల్లు చివరి రోజు తెచ్చి..**

- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం సభా సాంప్రదాయాలను తుంగలో తొక్కిందని శాసనసభలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ టి.హరీశ్‌రావు ఆగ్ర హం వ్యక్తం చేశారు.
- ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పకుండా సీఎం రేవంత్‌రెడ్డి తొండలు, కండల భాష వాడారని ఎద్దేవా చేశారు.
- ప్రభుత్వం ఆత్మరక్షణలో పడిన ప్రతీసారి ప్రతిపక్షంపై ఎదురుదాడి చేస్తూ గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తోందన్నారు.
- ప్రతిపక్ష పాత్రను బీఆర్ఎస్ సమర్థవంతంగా నిర్వహిస్తుంటే కాంగ్రెస్ తట్టుకోలేకపోతున్నదన్నారు.
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద్, డాక్టర్ సంజయ్, బండారి లక్ష్మారెడ్డి, విజయుడు, పాడి కౌశిక్‌రెడ్డితో కలిసి అసెంబ్లీ మీడియా హాల్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం సభా సాంప్రదాయాలను తుంగలో తొక్కిందని శాసనసభలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ టి.హరీశ్‌రావు ఆగ్ర హం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం మిగతా 2లో



### బీజేపీ ఓటు బ్యాంకు విజయన్‌కు బదిలీ అయ్యేలా మోదీ ప్రయత్నిస్తున్నారు



- కేరళలో బీజేపీ ఓటు బ్యాంకు సీఎం పినరయి విజయన్‌కు బదిలీ అయ్యేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.
- తిరువనంతపురంలోని ఎస్ఎం లాక్ జంక్షన్ నుంచి ముట్టతార వరకు రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు. మిగతా 2లో

# ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





జైపూర్, **ఏప్రిల్ 2 నిజం న్యూస్:** ప్రజల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.ప్రభుత్వం గురువారం రోజు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన గ్రామ సభ/వార్డు సభల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సుచరిత,జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ లతో కలిసి హాజరై 99 రోజుల కార్యచరణ ప్రణాళిక సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని అధికారుల ద్వారా చదివి వినిపించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని,అభివృద్ధి,సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అర్హులైన లబ్ధిదారులకు ఫలాలు అందించే విధంగా కృషి చేస్తుందని తెలిపారు.జిల్లాలోని 306 గ్రామపంచాయతీలలో గ్రామసభలు జరిగాయని,చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులు,బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులు,మందమర్రి మున్సిపల్ పరిధిలోని 24 వార్డులు,లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 15 వార్డులు,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ లలో వార్డు సభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.అర్హత కలిగిన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించి చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని,ఇందు కొరకు ప్రభుత్వం 13వేల కోట్ల రూపాయల ఖర్చు చేసిందని తెలిపారు.ఈ నెలలో 3 నెలల రేషన్ బియ్యం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం కల్పించి రాష్ట్రమంతట మహిళలు ఉచితంగా ప్రయాణించేలా అవకాశం కల్పించడం జరిగిందని,తద్వారా ఇప్పటి వరకు 10 వేలకోట్ల రూపాయలు మహిళలకు ఆదా అయ్యాయని తెలిపారు.స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు వడ్డీలేని రుణాలు కల్పించి వివిధ వ్యాపార రంగాలలో ప్రోత్సహించడం జరుగుతుందని,రుణం పొందిన సంఘాల సభ్యులు సకాలంలో తిరిగి చెల్లించి మళ్లీ రుణం పొందవచ్చని తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాల మహిళలకు భాగస్వామ్యం కల్పించడం జరిగిందని,విద్యార్థుల ఏకరూప దుస్తులు తయారుచేసే అవకాశం కల్పించడం జరిగింది తెలిపారు.రైతులకు 2 లక్షల లోపు రుణమాఫీ కల్పించి రైతు భరోసా పథకం ద్వారా సంవత్సరానికి ఎకరానికి 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు.మహిళలను కుటుంబ పెద్దగా గుర్తించి గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని,అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నట్లయితే పరిశీలించి పథకం వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2 లక్షల మంది నూతన లబ్ధిదారులకు పింఛన్లు అందించడం జరుగుతుందని,ఇందులో భాగంగా జిల్లాలోని దాదాపు 6 వేల నుండి 7 వేలమంది లబ్ధిదారులకు పింఛన్లు అందుతాయని,దివ్యాంగుల పింఛన్ల మంజూరులో దివ్యాంగత్వ పరీక్షల ధ్రువపత్రం ఆధారంగా అర్హులైన వారికి అందించడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకునేలా అవగాహన కల్పించడం జరుగుతుందని,దాదాపు 3 వేల ఇండ్లు స్లాబ్ స్థాయికి చేరుకున్నాయని,300 ఇండ్లు పూర్తి చేయబడి బిల్లులు మంజూరు చేయడం జరిగిందని,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని తెలిపారు.విద్యారంగాన్ని బలోపేతం చేసే చర్యలలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలలో అల్పాహార పథకం కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని,మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్మీడియట్ వరకు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.అర్హత గల దివ్యాంగులకు మోటారు సైకిళ్ళు అందించేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.భూసారాన్ని బట్టి పంట మార్పిడి విధానాన్ని అమలుచేసి ఆర్థికంగా లబ్ధి పొందే విధంగా రైతులకు అవగాహన కల్పించి ఆయిల్ పామ్,కూరగాయలు, ఉద్యానవన పంటల సాగుపై వివరించడం జరుగుతుందని తెలిపారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనుల నిర్వహణ,పారిశుద్ధ్య అమలు,త్రాగునీటి సరఫరా అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు.పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టడం ద్వారా సీజనల్,అంటు వ్యాధులను నియంత్రించి ప్రజల ఆరోగ్య ప్రమాణాలను పెంపొందించవచ్చని తెలిపారు.వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా చెన్నూర్ ప్రాంతంలో బోర్ వెల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ప్రజలకు కుటుంబ భీమా అమలు చేసే ఆలోచనలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు తమ అనుభవాలు,అభిప్రాయాలను వెల్లడించారు.వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను ప్రజలు గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ కష్టాలకు 'షేరింగ్' తోనే చెక్: మాదాపూర్ పోలీసుల సర్వేలో ఆసక్తికర అంశాలు




**నిజం న్యూస్ సైబరాబాద్ ఏప్రిల్ 2:** ఐటీ హబ్ పరిధిలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని అరికట్టే వ్యూహంలో భాగంగా, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ ఆదేశాల మేరకు మాదాపూర్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక క్షేత్రస్థాయి సర్వే నిర్వహించారు. ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ పర్యవేక్షణలో సైబర్ టవర్స్ పరిసరాల్లో మార్నింగ్ పీక్ అవర్‌లో చేపట్టిన ఈ మాన్యువల్ సర్వేలో విస్తుపోయే నిజాలు వెల్లడయ్యాయి. కేవలం ఒక గంట వ్యవధిలోనే రోడ్డుకు నాలుగు వైపులా కలిపి 10,138 మంది సింగిల్ రైడర్లు (వాహనంలో ఒక్కరే ప్రయాణించేవారు) ప్రయాణించగా, డబుల్ రైడర్లు కేవలం 3,584 మంది మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. అంటే డబుల్ రైడర్ల కంటే సింగిల్ రైడర్లు 6,554 అధికంగా ఉండటం వల్ల రహదారులపై వాహనాల సంఖ్య అనూహ్యంగా పెరిగి తీవ్రమైన ట్రాఫిక్ జామ్‌లకు దారితీస్తోందని ఈ సర్వేలో స్పష్టమైంది. ఒక్కొక్కరు ఒక్కో వాహనంపై ప్రయాణించడం వల్ల ట్రాఫిక్ రద్దీ పెరగడమే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ప్రయాణికులు అనేక ఇబ్బందులకు లోనవుతున్నారని పోలీసులు పేర్కొన్నారు. ప్రయాణ సమయం వృధా కావడంతో పాటు అదనపు ఇంధన ఖర్చులు, ప్రమాదాల రిస్క్ మరియు శారీరక అలసట వంటి సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. దీనికి తోడు వాహనాల నుండి వెలువడే కార్బన్ ఉద్గారాల వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగి ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇవన్నీ తెలిసినప్పటికీ, అధిక శాతం మంది ఒంటరిగా ప్రయాణించడానికే మొగ్గు చూపడం ఆశ్చర్యకరమని, ఈ ధోరణి మారాల్సిన అవసరం ఉందని పోలీసులు అభిప్రాయపడ్డారు. ఈ సర్వే కార్యక్రమంలో ట్రాఫిక్ ఏడీసీపీ-× హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ ఎస్ హెచ్ఓ శ్రీధర్ కుమార్, ఆర్.ఐ శ్రీకాంత్, ఎస్ఐలు




టీవీ రావు, రాములు , సిబ్బంది పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఐటీ ఉద్యోగులు, సాధారణ పౌరులు తమ ప్రయాణాల్లో చిన్నపాటి మార్పులు చేసుకోవడం ద్వారా ట్రాఫిక్ రహిత సైబరాబాద్‌ను నిర్మించవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని అధికారులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

**ఈ సందర్భంగా పోలీసుల ముఖ్య సూచనలు:**

సాధ్యమైనంత వరకు రైడ్ షేరింగ్ (=ఱఏవ ఽష్ట్రబతీఱఅస్త్ర) పద్ధతిని పాటించండి.

సహోద్యోగులు లేదా స్నేహితులతో కలిసి కార్ పూలింగ్ (ఙబతీ ూశిశిశ్రీఱఅస్త్ర) చేయండి.

మెట్రో, బస్సు వంటి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ (ూబఎశ్రీఱఛ ుతీఋఅంజూశీతీ) వినియోగాన్ని పెంచండి.

పీక్ అవర్స్‌లో అత్యవసరమైతే తప్ప వ్యక్తిగత వాహనాల వాడకాన్ని తగ్గించండి.

పాఠశాల, కళాశాల వాహనాలు నడిచే రద్దీ సమయాల్లో ప్రయాణించకుండా ముందస్తు ప్రణాళిక చేసుకోండి.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా, ఘనంగా నివాళులు



గద్వాల్ **ఏప్రిల్ 2 నిజం న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలో ఈరోజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఒక నిరుపేద కుటుంబం నుంచి వచ్చి, దేశాన్ని , పరిపాలించే రాజుగా , మన బీసీ బిడ్డలందరికీ ఎంతో ఆదర్శవంతంగా నిలిచాడు. ఆయన ఆశయాలను ఇలాగే కొనసాగించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా గౌడ్ సంఘం, జిల్లా నాయకులు టీచర్ రామన్ గౌడు, బీసీ స్టడీ సర్కిల్ రామన్ గౌడు, వెంకటన్న గౌడ్, హరి ప్రసాద్ గౌడ్, కిషోర్ గౌడ్, సాంబశివ గౌడ్, టీచర్ వెంకటయ్య గౌడ్, సురేంద్ర గౌడ్ పరమాల రవి, తుపత్రాల రామన్ గౌడు, సంకాపురం రామన్న గౌడ్, సింధనూరు జనార్ధన్ గౌడ్, మండలాల గౌడ్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహా వేడుకలకు హాజరైన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి



**ఏప్రిల్ 2 నిజం న్యూస్:** ఈరోజు గద్వాల నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామాలలో, జరిగిన పలు వివాహా వేడుకలకు బాసు హనుమంతు నాయుడు, హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి,ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూర్ పాషా, లక్ష్మారెడ్డి, మద్దిలేటి,శ్రీరాములు, తిమ్మప్ప,రాముడు, నరసింహులు,మహేష్,రాజ్ ,గోపాల్,బాబు,జగదీశ్, ఆంజనేయులు,రవి,వీరేష్,రాజు,మహేష్, కృష్ణ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గొర్లఖాన్ దొడ్డి లో 'ప్రజా పాలన' గ్రామసభ




గద్వాల్ **ఏప్రిల్ 2 నిజం న్యూస్:** గట్టు మండలం గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో, ఈరోజు నిర్వహించిన 99 వ రోజు, ప్రజాపాలన గ్రామసభ భాగంగా, నిర్వహించిన సభలో, సంక్షేమ పథకాల అమలపై సుదీర్ఘంగా చర్చించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు, తాగునీరు, వీధి దీపాలు, మహిళా సంఘాల బలపేతం, పింఛన్లు పంపిణీ, శ్రీనిధి రుణాల గురించి, మరియు గ్రామ అభివృద్ధి పనులపై, ప్రజలతో చర్చించారు. గ్రామంలో ప్రజలు సమస్యల గురించి,తహసిల్దార్ విజయ్ కుమార్, ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా,చూస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేకమ్మ, పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్,ఏ ఈ ఓ అనిత, గ్రామ పెద్దలు, వార్డ్ మెంబర్లు, యువకులు , మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## నిలువుటద్దం తెలుగు దినపత్రిక ఎడిటర్ నాగరాజుకు నివాళి:- ఎర్ర యాకన్న



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 2:** నిలువుటద్దం తెలుగు దినపత్రిక ఎడిటర్, సీనియర్ జర్నలిస్ట్ నాగరాజు లేని లోటు తీర్చలేనిదని కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న అన్నారు. గురువారం మియాపూర్ ప్రాంతంలోని మై హోమ్ జువెలర్స్ లోని క్లబ్ హౌస్ లో కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటుచేసిన సంవత్సరికం కార్యక్రమానికి కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్నా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్ట్, నిలువుటద్దం తెలుగు దినపత్రిక ఎడిటర్ ఎడపల్లి నాగరాజు లేకపోవడం మీడియా మిత్రులకు, కుటుంబ సభ్యులకు, శ్రేయాభిలాషులకు, తీరని లోటని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు మురళి, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అత్యంత వృద్ధ జంతువైన తాబేలు కన్నుమూత



**ఏప్రిల్ 2 నిజం న్యూస్:** ఈ తాబేలు పేరు జోనాథన్.. వయసు 193 సంవత్సరాల పైనే! బ్రిటీష్ ఓవర్సీస్ ప్రదేశమైన సెయింట్ హెలెనాలో.. ఈ తాబేలు కన్నుమూసిందని అధికారుల వెల్లడి 1832లో ఇది జన్మించగా.. 1882లో హిందూ మహాసముద్రం నుంచి సెయింట్ హెలెనాకి తరలింపు 1930లలో గవర్నర్ సర్ స్పెన్సర్ డేవిస్.. ఈ తాబేలుకు జోనాథన్ అని నామకరణం గవర్నర్ అధికారిక నివాసం 'ప్లాంటేషన్ హౌస్'లో నివసించిన ఈ తాబేలు 2026 ఏప్రిల్ 1న జోనాథన్ మరణించినట్టు సెయింట్ హెలెనా పశువైద్యుడు జో హోలిన్స్ జొనాథన్ ప్రకటన

## పార్లమెంట్‌లో 'అమరావతి' బిల్లు ఆమోదంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం..!

**ఏప్రిల్ 2 నిజం న్యూస్:** ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరింది.. అమరావతికి లభించిన ఈ గౌరవం ప్రతీ ఆంధ్రుడికి గర్వకారణం. ప్రధాని నరేంద్ర మోదీకి హృదయపూర్వక కృతజ్ఞతలు.. 'అమరావతి' ప్రస్థానంలో ప్రతీ అడుగులో ప్రధాని మోదీ అండగా నిలిచారు. 2015లో రాజధానికి శంకుస్థాపన, 2025లో పునర్నిర్మాణం ప్రధాని మోదీ చేతులమీదుగానే జరిగింది.. కేంద్ర ప్రభుత్వం సహా హోంమంత్రి అమిత్ షా పూర్తిగా సహకరించారు. పార్లమెంటులో బిల్లుకు సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు ధన్యవాదాలు. ఈ విజయం అమరావతి రైతులకు అంకితం.. 'అమరావతి' ఇకపై ఆంధ్రులకు ఏకైక ప్రజా రాజధాని. సీఎం చంద్రబాబు



మాజీ కార్పొరేటర్ మిత్రులు తూము శ్రవణ్ కుమార్ గారి జన్మదిన కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# అన్నదాన కార్యక్రమం




కరీంనగర్ జిల్లా స్టాపర్ **ఏప్రిల్ 2 స్ఫూర్తి న్యూస్:** వాసవి వనిత వాగ్దేవి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం రోజున చైత్ర మాస పౌర్ణమి సందర్భంగా కరీంనగర్ కళాభారతి ముందు క్లబ్ ఆధ్వర్యంలో, క్లబ్ సభ్యురాలు అయిన చందా రాధ - రాజు గార్ల సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ మాడిశెట్టి ఉమాదేవి క్లబ్ అధ్యక్షులు గంప హరిణి ప్రధాన కార్యదర్శి కేశెట్టి విశాల మరియు క్లబ్ కోశాధికారి ముస్త్యాల సమత, ఉపాధ్యక్షులు బొడ్ల సుప్రియ మరియు క్లబ్ సభ్యులు పాల్గొనడం జరిగింది.ల

## గౌరవ డాక్టరేట్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్, పూలే అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం



కరీంనగర్ జిల్లా స్టాపర్ **ఏప్రిల్ 2 స్ఫూర్తి న్యూస్:** సమాజంలో విశిష్ట సేవలు అందించిన వారికి లూసియాన యూనివర్సిటీ (అమెరికా) ఆధ్వర్యం లో గౌరవ డాక్టరేట్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు అలాగే పూలే ఇంటర్నేషనల్ అవార్డు ఇతర ఇంటర్నేషనల్ జనరల్ అవార్డుల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు లూసియానా యూనివర్సిటీ (అమెరికా) శ్రీ కొంపెల్లి సాగర్ కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ బుధవారం పత్రిక ప్రకటనలో తెలి పారు. ఎంపికైన అభ్యర్థులకు అవార్డులను ఏప్రిల్ 19 తేదిన (మహారాష్ట్ర) పూణేలో యూనివర్సిటీ అధికారులచే అందిస్తారని తెలిపారు. దరఖాస్తులు ఏప్రిల్ 10వ తేదీ వరకు స్వీకరించనునట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకు నేవారు 6281232425 వాట్సాప్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

## వాసవి వనిత వాగ్దేవి క్లబ్ కరీంనగర్ ఆధ్వర్యంలో ప్రతినెల పెన్షన్ పంపిణీ



కరీంనగర్ జిల్లా స్టాపర్ **ఏప్రిల్ 2 స్ఫూర్తి న్యూస్:** వాసవి వాగ్దేవి క్లబ్ వారి ఆధ్వర్యంలో ప్రతినెల పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో భాగంగా కరీంనగర్ కు చెందిన జవ్వాజి లక్ష్మి-ళి కి,॥ శే॥ శంకరయ్య వారికి ఐపిసి అధికారి పబ్బ అరుణ-కైలాస్ వారి సౌజన్యంతో పెన్షన్ మరియు నిత్యవసర సరుకులను అందించడం జరిగింది ప్రతి నెల క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు గంప హరిణి, కే శెట్టి విశాల, తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ భవనానికి మరమ్మత్తులు ఎప్పుడు





వనపర్తి బ్యూరో **ఏప్రిల్ 2 నిజం న్యూస్:** గత ప్రభుత్వంలో వచ్చిన 22 కోట్లు ఎప్పుడు ఖర్చు చేస్తారు. కొత్తగా మీరెంత తెచ్చారో ప్రజలు చెప్పాలి. త్వరగా పనులు మొదలు పెట్టాలని , అదనంగా మరొక 20 కోట్లు తెస్తేనే సరిపోతుందని అఖిలపక్ష ఐక్యవేదిక తరపున ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు. 2021 సంవత్సరం నుండి రాజప్రసాదం (పాలిటెక్నిక్ భవనం) కాపాడాలని అఖిలపక్ష ఐక్యవేదిక దాదాపు మూడు సంవత్సరాలు పోరాటం చేస్తే పోరాటం చేసి సాధించిన విజయంలో భాగంగా గత ప్రభుత్వంలో ఇరవై రెండు కోట్లు వచ్చాయి. కానీ 8 కోట్ల 90 లక్షలకు టెండర్ అయి ఉన్న సమయంలో ఎలక్షన్లు జరిగి కొత్త ప్రభుత్వం వచ్చిందని, టెండర్ క్యాన్సిల్ చేస్తే అవి వెనక్కి పోయాయని మళ్లీ జీవో నెంబర్ మార్చి తెస్తానని చెప్పిన ఎమ్మెల్యే కానీ రెండున్నర సంవత్సరాలు అయిపోయిన ఇంకా రాజప్రసాదం పనులు ప్రారంభం కాకపోవడాన్ని నిరసిస్తూ గురువారం జిల్లా కలెక్టర్ కి, ఎమ్మెల్యే కి పత్రికల ద్వారా విజ్ఞాపన చేస్తూ, వెంటనే పనులు మొదలుపెట్టించాలని అదనంగా మరొక 20 కోట్లు తెప్పించాలని కోరారు. దీంట్లో అఖిలపక్ష ఐక్యవేదిక చేసిన పోరాటాన్ని తక్కువ చేసి చూపడం సరికాదని, మేము చేసిన పోరాటం వల్లనే 22 కోట్లు వచ్చాయన్న విషయం గుర్తు చేసుకోవాలని, ఈ ఫోటోల ద్వారా ప్రజలకు, నాయకులకు గుర్తు చేస్తున్నామనీ రాజప్రసాదం మరమ్మత్తులు త్వరగా మొదలుకాక పోతే మళ్లీ ఉద్యమిస్తామని ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు హెచ్చరించారు. అలాగే గురువారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతికి నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంలో పాల్గొన్న నాయకులు డాక్టర్ సతీష్ యాదవ్ వెంకటేశ్వర్లు, కొత్తగొల్ల శంకర్, శ్రీనివాసులు, రామస్వామి, మైబూస్ తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల కేంద్రంగా రెండు రహదారులు

### కేంద్ర మంత్రి గడ్కరిని కోరిన, డికె అరుణమ్మ.



**ఏప్రిల్ 2 నిజం న్యూస్:** గద్వాల కేంద్రంగా రెండు పెద్ద రహదారులను,ఇవ్వాలని పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డికె అరుణమ్మ,కేంద్ర మంత్రి శ్రీ నితిన్ గడ్కరి గారిని కోరారు. ఈ మేరకు ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తో,భేటీ అయిన ఎంపీ డీకే అరుణ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రాంత అభివృద్ధికి కీలకమైన రెండు గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారుల మంజూరును కోరారు.

ఎర్రవల్లి -- గద్వాల్ -- రాయచూర్ రహదారి (67 కి.మీ),

కొత్తకోట -- గద్వాల్ -- మంత్రాలయం రహదారి (90 కి.మీ),

ఈ రోడ్లు తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతాయి.

పర్యాటకం, వ్యవసాయం, పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిస్తాయి.

బీచుపల్లి ఉ మంత్రాలయం వంటి పుణ్యక్షేత్రాలకు సులభ ప్రయాణం. 15 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, కూడా మద్దతు తెలిపారు. ఇరిగేషన్ పరంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతలో ఈ రెండు గ్రీన్ ఫీల్డ్ రహదారులు ఎంతో అవసరమని డికె అరుణ,కేంద్ర మంత్రికి తెలియజేస్తూ వెంటనే వాటికి ఆమోదం ఇవ్వాలని వినతిపత్రాన్ని అందజేశారు.

## బొంపల్లి లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



దోమ **ఏప్రిల్ 2 నిజం న్యూస్:** మండలంలోని బొంపల్లి గ్రామంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. స్థానిక హనుమాన్ దేవాలయంలో ఆలయ అర్చకులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి భక్తులు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలను సమర్పించారు.అనంతరం సాయంత్రం పుర విధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హనుమంతుడు బలానికి, సాటిలేని భక్తికి, నిస్వార్థ సేవకు ప్రతీక అని కొనియాడారు. శ్రీరాముని చరణాల సేవకుడైన హనుమంతుడి ఆధ్యాత్మిక శక్తి మన అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ హనుమాన్ భక్తులు గుడిసె రాములు, మడుగు వెంకటయ్య, బంటు నర్సిములు, చంద్రకంటి శ్రీనివాస్, నాగేష్, యాదయ్య, నర్సిములు, బాలుసంజు, మధు, చారి, మహేష్, చాకలి చరణ్, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్- నీల్.. అసలు డౌట్ తీరేదెప్పుడు?



టాలీవుడ్ యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్, టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో హై యాక్టేన్ యాక్షన్ ఎంటర్టైనర్ రూపొందుతున్న విషయం తెలిసిందే. పక్కా కమర్షియల్ ఎలిమెంట్స్ తో తెరకెక్కుతున్న ఆ సినిమా.. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. జూన్ లో రెగ్యులర్ షూటింగ్ మొదలు కాగా.. అప్పటి నుంచి గ్యాప్ లేకుండా చిత్రీకరణను నిర్వహిస్తున్నారు మేకర్స్. ఆ మధ్యకు ఎన్టీఆర్ కు చిన్న గాయవ్వడం వల్ల బ్రేక్ ఇచ్చారు. ఇప్పుడు మళ్లీ షూటింగ్ ను జరుపుతున్నారు. కొత్త షెడ్యూల్ కోసం ఆఫ్రికా వెళ్లేందుకు రెడీ అవుతున్నారు. అక్కడ భారీ సీన్స్ ను షూట్ చేయనున్నారట. అయితే ఇప్పటికే సినిమాపై ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి. ప్రశాంత్ నీల్- ఎన్టీఆర్ కాంబినేషన్ లో అదిరిపోయే అవుట్ పుట్ వస్తుందని అంతా ఎక్స్పెక్ట్ చేస్తున్నారు. కచ్చితంగా బ్లాక్ బస్టర్ హిట్ గా మూవీ నిలుస్తుందని అంచనా వేస్తున్నారు. సినిమా అప్డేట్స్ కోసం కూడా ఈగర్ గా ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. అందులో ముఖ్యంగా టైటిల్ కోసం. ఎందుకంటే డ్రాగన్ అనే పేరును మేకర్స్ ఫిక్స్ చేశారని ఇప్పటికే అంతా ఫిక్స్ అయ్యారు. తొలుత సినీ వర్గాల్లో టాక్ వినిపించినా.. ఆ తర్వాత ఓ కార్యక్రమంలో రాజమౌళి డ్రాగన్ పేరు చెబుతూనే మూవీ కోసం మాట్లాడారు. దీంతో అంతా అదే ఫిక్స్ అయిందని కంప్లీట్ గా డిసైడ్ అయిపోయారు. దానికి తోడు టైటిల్ పవర్ ఫుల్ గా ఉండడంతో.. ఆడియన్స్ అందరినీ ఆకట్టుకుంది. మంచి బజ్ కూడా క్రియేట్ చేసింది. కానీ ఇప్పుడు డ్రాగన్ టైటిల్ ఫిక్స్ చేయలేదని ఆ నిర్మాత రవిశంకర్ తెలిపారు. చాలా పేర్లు తమ పరిశీలనలో ఉన్నాయని, తాము పరిశీలిస్తున్న కొన్ని టైటిల్స్ లో డ్రాగన్ ఒకటి మాత్రమే అని ఆయన వెల్లడించారు. మరికొద్ది రోజుల్లో ఓ ఈవెంట్ ను నిర్వహించి టైటిల్ ను రివీల్ చేస్తామని తెలిపారు. దీంతో ఇప్పుడు తారక్- నీల్ మూవీ టైటిల్ డ్రాగన్ ఫిక్స్ కాకపోవడంతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ కాస్త డిస్సపాయింట్ అవుతున్నారు. అయితే కొత్త టైటిల్ ఏంటో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు ఆగాల్సిందే. ఇప్పుడు ఎలాంటి పవర్ ఫుల్ టైటిల్ ను పెడుతున్నారో మేకర్స్ కే తెలియాలి. ముఖ్యంగా ఇప్పుడు డ్రాగన్ కాకుండా వేరే పేరు ఫిక్స్ చేస్తే.. ఆడియన్స్ లో అంతే రేంజ్ లో హీట్ క్రియేట్ అవుతుందో లేదో చూడాలి.

# తలైవాతో 'న్యాచురల్ బ్యూటీ'.. ఆమె ఒప్పుకుందంటే..

సూపర్ స్టార్ రజినీకాంత్ స్పీడ్ చూస్తుంటే కుర్ర హీరోలు కూడా ఆశ్చర్యపోవాల్సిందే. కూలీ, జైలర్ 2 సినిమాలు లైన్లో ఉండగానే మరో భారీ సినిమాను పట్టాలెక్కిస్తున్నారు. అయితే ఈసారి రజినీ సినిమా అనగానే డైరెక్టర్ ఎవరు అనే దానికంటే, అందులో నటిస్తున్న ఒక నటి పేరు ఇప్పుడు ఇండస్ట్రీలో మార్మోగిపోతోంది. ఆమె ఎంట్రీతో ఈ ప్రాజెక్ట్ వేల్యూ అమాంతం పెరిగిపోయింది. కేవలం గ్లామర్ కోసం కాకుండా, నటనకు ఆస్కారం ఉంటే తప్ప ఓకే చెప్పని ఆ భామ, తలైవా సినిమాకు సై అనడం ఇప్పుడు హాట్ టాపిక్. %ూశ్రీంశీ =ఘుః% – ఫ్రీగా 'రాజు వెడ్స్ రాంబాయి' టికెట్స్.. మేకర్స్ సూపర్ ప్లాన్! సాధారణంగా స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్లకు పెద్దగా ప్రాధాన్యత ఉండదు. అందుకే మన 'న్యాచురల్ బ్యూటీ' సాయి పల్లవి పెద్ద హీరోల సినిమాలను చాలాసార్లు సున్నితంగా తిరస్కరించారు. గతంలో ఒక పెద్ద హీరో ఆఫర్ ను కూడా ఆమె వద్దన్న విషయం తెలిసిందే. అలాంటిది ఇప్పుడు రజినీకాంత్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందంటే.. అందులో కంటెంట్ ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. అసలు విషయానికొస్తే.. రజినీకాంత్ 173వ సినిమాకు 'పార్కింగ్' సినిమాతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న రామ్‌కుమార్ బాలకృష్ణన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పుడు అఫీషియల్ గా కన్ఫర్మ్ అయిన విషయం ఏంటంటే.. ఈ క్రేజీ ప్రాజెక్ట్ లో సాయి పల్లవి ఒక కీలక పాత్రలో నటించబోతోంది. చాలా కాలం తర్వాత ఒక బిగ్ స్టార్ సినిమాలో ఆమె కనిపించబోతుండటం విశేషం. ఆమెతో పాటు వెర్సటైల్ యాక్టర్ కదిర్ కూడా ఈ సినిమాలో భాగం కానున్నాడు. పవర్ స్టార్ తో 'విక్రమ్' లాంటి బొమ్మ పడితే..? ఈ సినిమా కథపై కూడా ఇండస్ట్రీలో ఒక క్లారిటీ వచ్చింది. గతంలో డైరెక్టర్ శింబుకు చెప్పిన కథతోనే రజినీతో తీస్తున్నారని రూమర్స్ వచ్చాయి. కానీ అది నిజం కాదని, తలైవా ఇమేజ్ కు తగ్గట్టుగా ఇది పూర్తిగా కొత్త కథ అని తెలిసింది. ఇక ఈ సినిమాకు మ్యూజికల్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. రజినీ అనిరుధ్ కాంబో అంటే బాక్సాఫీస్ షేక్ అవ్వాల్సిందే. సాయి పల్లవి ఈ ప్రాజెక్ట్ ఒప్పుకుందంటే, కచ్చితంగా ఆమె పాత్రకు కథలో ఎంతో బలం ఉండి ఉంటుంది. కేవలం పాటలు, డ్యాన్సుల కోసమే అయితే ఆమె ఎప్పుడో స్టార్ హీరోల పక్కన కమర్షియల్ సినిమాలు చేసేది. కానీ కంటెంట్ ను బలంగా నమ్మే ఆమె, రజినీ సినిమాలో ఉందంటే.. దర్శకుడు రామ్‌కుమార్ ఏదో కొత్త మ్యాజిక్ ప్లాన్ చేశాడని, ఆమె పాత్ర చాలా పవర్ ఫుల్ గా ఉంటుందని ఫ్యాన్స్ ఫిక్స్ అవుతున్నారు. మొత్తానికి 'తలైవా 173' ఇప్పుడు సౌత్ ఇండియాలోనే మోస్ట్ హైప్డ్ ప్రాజెక్ట్ గా మారింది. ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా మొదలైపోయాయి. ఒకవైపు రజినీ మాస్, మరోవైపు సాయి పల్లవి క్లాస్ పెర్ఫార్మెన్స్, దానికి అనిరుధ్ బీట్స్.. ఈ కాంబినేషన్ ఊహించుకుంటేనే గూస్ బంప్స్ వస్తున్నాయి. మరి సాయి

# ఫ్రీగా 'రాజు వెడ్స్ రాంబాయి' టికెట్స్..

మేకర్స్ సూపర్ ప్లాన్! చిన్న సినిమాగా విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి మూవీ పెద్ద విజయం సాధించిన విషయం తెలిసిందే.




చిన్న సినిమాగా విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి మూవీ పెద్ద విజయం సాధించిన విషయం తెలిసిందే. కంప్లీట్ లవ్ స్టోరీతో రూపొందిన ఆ సినిమా.. అందరినీ ఆకట్టుకుని దూసుకుపోతోంది. రిలీజ్ అయిన అన్ని సెంటర్స్ లో మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. బాక్సాఫీస్ వద్ద సాలిడ్ వసూళ్లు రాబడుతూ అదరగొడుతుందని చెప్పాలి. ఇప్పటికే రూ.10 కోట్లకు పైగా వసూళ్లు రాగా.. ఆడియన్స్ కు సినిమా మరింత చేరువయ్యేలా మేకర్స్ సూపర్ ప్లాన్ తో సిద్ధమయ్యారు. సినిమాను ఉచితంగా చూసే అవకాశాన్ని కల్పించారు. ఆంధ్రప్రదేశ్ లోని కొన్ని థియేటర్స్ లో సినిమాను ఫ్రీగా చూసేలా ఛాన్స్ ఇస్తున్నారు. అయితే ఆ అవకాశం మహిళలకు మాత్రమే ఇవ్వడం విశేషం. తలైవాతో 'న్యాచురల్ బ్యూటీ'.. ఆమె ఒప్పుకుందంటే.. అందుకు సంబంధించిన పూర్తి వివరాలు సోషల్ మీడియాలో వెల్లడించారు మేకర్స్. ఆంధ్రప్రదేశ్, సీడెడ్ ప్రాంతాల్లో ఎంపిక చేసిన కొన్ని ఫేమస్ థియేటర్లలో సినిమా ఫ్రీగా చూసే అవకాశం ఇస్తున్నట్లు తెలిపారు. థియేటర్స్ వద్దకు వెళ్లి మహిళలు ఉచితంగా టికెట్లు తీసుకోవాలని కోరారు. నవంబర్ 27 వరకు మహిళలకు ఉచిత టికెట్ ఆఫర్ ఉంటుందని తెలిపారు. అయితే టికెట్స్ ఉచితంగా లభించే థియేటర్ల వివరాలు ఇవే! విశాఖపట్నం- శ్రీ కన్య విశాఖపట్నం- జగదాంబ పవర్ స్టార్ తో 'విక్రమ్' లాంటి బొమ్మ పడితే..? విజయనగరం- కృష్ణ శ్రీకాకుళం- సూర్య మహల్ రాజమండ్రి- ఊర్వశి కాంప్లెక్స్ కాకినాడ- పద్మ ప్రియ కాంప్లెక్స్ ఏలూరు- అంబికా కాంప్లెక్స్ తణుకు- శ్రీ వెంకటేశ్వర విజయవాడ- స్వర్ణ కాంప్లెక్స్ మచిలీపట్నం- సిరి కృష్ణ గుంటూరు- బాలీవుడ్ ఒంగోలు- గోపి నెల్లూరు- సిరి మల్టీప్లెక్స్ కావలి- లత (రెండు షోలు) కావలి- మానస (రెండు షోలు) చిత్తూరు- గురునాథ్ తిరుపతి- జయశ్యామ్ నంద్యాల- నిధి కర్నూలు- ఆనంద్ కడప- రవి రాయచోటి- సాయి అనంతపురం- ఎస్వీ సినీ మ్యాక్స్ %ూశ్రీంశీ =ఘుః% – ఆ ద్వయానికి ఛాన్స్ ఇచ్చింది రామ్! హిందూపురం- గురునాథ్ ఇక సినిమా విషయానికొస్తే.. అఖిల్ రాజ్, తేజస్వి ప్రధాన పాత్రల్లో నటించారు. శివాజీ రాజా, చైతు జొన్నలగడ్డ, అనిత చౌదరి కీలక పాత్రలు పోషించారు. సాయిలు కంభంపాటి దర్శకత్వం వహించారు. డెబ్యూ మూవీతోనే అందరినీ అలరించారు. తన మేకింగ్ తో మెప్పించారు. నాగేశ్వర్ పూజారి సమర్పణలో ఈటీవీ విన్ ఒరిజినల్స్, డోలాముఖి సబాల్టర్న్ ఫిల్మ్స్, మాన్సూన్ టేల్స్ బ్యానర్లపై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మించారు. వాజిద్ సినిమాటోగ్రాఫర్ గా వర్క్ చేయగా, నరేష్ అడపా ఎడిటింగ్, ప్రదీప్ జి సౌండ్ డిజైన్, దేవి కృష్ణ కడియాల డాల్బీ అట్మోస్ మిక్సింగ్ బాధ్యతలు చేపట్టారు.

# అఖండ 2.. హైప్ ఎక్కించే పనుల్లో థమన్..!

తెర మీద బాలయ్య భారీ ఎలివేషన్స్ కు థమన్ మ్యూజిక్ విధ్వంసం ఫ్యాన్స్ కి గూస్ బంప్స్ అందిస్తుంది.



బాలకృష్ణ సినిమాలకు థమన్ మ్యూజిక్ అది రిపీటెడ్ గా కొనసాగుతుంది. తెర మీద బాలయ్య భారీ ఎలివేషన్స్ కు థమన్ మ్యూజిక్ విధ్వంసం ఫ్యాన్స్ కి గూస్ బంప్స్ అందిస్తుంది. ఈమధ్య కాలంలో బాలయ్య చేస్తున్న ప్రతి సినిమాకు థమనే మ్యూజిక్ ఇవ్వడం అది కూడా ది బెస్ట్ ఇవ్వడం లాంటివి జరుగుతున్నాయి. ఐతే అఖండ సినిమాతో ఈ ఇద్దరి కాంబినేషన్ కి ఒక క్రేజ్ ఏర్పడింది. ఆ సినిమాలో బిజిఎం కి ఏకంగా స్పీకర్లు బ్లాస్ట్ అయ్యాయని ఫ్యాన్స్ తెగ సంతోషపడ్డారు. తలైవాతో 'న్యాచురల్ బ్యూటీ'.. ఆమె ఒప్పుకుందంటే.. థమన్ లీక్స్ ఫ్యాన్స్ కి ఫీస్ట్.. మేకర్స్ సూపర్ ప్లాన్! అఘోరాగా బాలయ్య పూనకాలు.. బాలకృష్ణ అఖండ 2 సినిమాలో సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటిస్తుంది. బాలయ్య డ్యుయల్ రోల్ తో మరోసారి ఫ్యాన్స్ కి పూనకాలు తెప్పించబోతున్నాడు. ముఖ్యంగా అఘోరాగా బాలయ్య చేసే బీభత్సం ఒక రేంజ్ లో ఉండబోతుందని తెలుస్తుంది. బాలకృష్ణ సినిమా అంటే చాలు థమన్ కూడా ఊగిపోయే రేంజ్ లో మ్యూజిక్ ఇవ్వడం అలవాటు చేసుకున్నాడు. అఖండ 2 ఇంటర్వెల్ గురించి ఏం హైప్ రా బాబు అంటూ థమన్ చేసిన ఎక్స్ లో కామెంట్ నందమూరి ఫ్యాన్స్ కి సూపర్ హై ఇచ్చింది. మరి సినిమాపై థమన్ ఎక్కిస్తున్న ఈ హైప్ అంతా డబుల్ జోష్ ఇచ్చేలా సినిమా ఉంటుందేమో చూడాలి. బాలయ్య బాబు అఖండ 2 తర్వాత తన 111వ సినిమాను గోపీచంద్ మలినేని డైరెక్షన్ లో చేస్తున్నాడు. ఈ సినిమా కూడా పాన్ ఇండియా రిలీజ్ ఉంటుందని తెలుస్తుంది.

# ధనుష్‌తో 'అమరన్' రిపీట్...!



గత ఏడాది కోలీవుడ్ నుంచి వచ్చిన 'అమరన్' సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆర్మీ మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన అమరన్ సినిమాను కమల్ హాసన్ నిర్మించాడు. ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహించాడు. ఒక బయోపిక్ ను అది కూడా ఒక ఆర్మీ ఆఫీసర్ బయో పిక్ ను ఇంత చక్కగా, కమర్షియల్ ఎలిమెంట్స్ మరీ ఎక్కువ కాకుండా నేచురల్‌గా తీశాడు అంటూ దర్శకుడిపై ప్రశంసలు కురిపించారు. కేవలం తమిళ్, తెలుగు భాషల్లోనూ కాకుండా అమరన్ సినిమా అన్ని భాషల్లోనూ మంచి విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో దర్శకుడు రాజ్ కుమార్ పెరియ సామి కి వరుస ఆఫర్లు వచ్చినట్లు తమిళ మీడియాలో కథనాలు వచ్చాయి. కానీ ఆయన మాత్రం ఆచితూచి తన తదుపరి సినిమా విషయంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. %ూశ్రీంశీ =ఘుః% – తలైవాతో 'న్యాచురల్ బ్యూటీ'.. ఆమె ఒప్పుకుందంటే.. సాయి పల్లవి హీరోయిన్‌గా.. 2017లో రంగూన్ సినిమాను తీసిన రాజ్ కుమార్ పెరియసామి దాదాపు ఏడు ఏళ్ల గ్యాప్ తర్వాత 'అమరన్' సినిమాతో వచ్చాడు. తదుపరి సినిమా వెంటనే ఉంటుందని అనుకున్నప్పటికి ఆలస్యం అయింది. అమరన్ సినిమా వచ్చి ఏడాది దాటింది. అయినా ఇప్పటి వరకు ఈ దర్శకుడు కొత్త సినిమాను ప్రకటించలేదు. ఎట్టకేలకు ఈయనకు ధనుష్ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించిందనే వార్తలు వస్తున్నాయి. ధనుష్ హీరోగా రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో ఒక సినిమాకు ఏర్పాట్లు జరుగుతున్నట్లుగా గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా ఈ సినిమాలో హీరోయిన్‌గా సాయి పల్లవిని ఎంపిక చేశారని తెలుస్తోంది. అమరన్ సినిమా కోసం రాజ్ కుమార్ పెరియసామి, సాయి పల్లవి కలిసి వర్క్ చేసిన విషయం తెల్సిందే. అందుకే వీరిద్దరిది హిట్ పెయిర్‌గా ఇప్పటికే మంచి పేరు దక్కిన విషయం తెల్సిందే. ఫ్రీగా 'రాజు వెడ్స్ రాంబాయి' టికెట్స్.. మేకర్స్ సూపర్ ప్లాన్! ధనుష్ హీరోగా రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో... అమరన్ సినిమా హిట్ నేపథ్యంలో ఆ కాంబో రిపీట్ కాబోతున్న నేపథ్యంలో సహజంగానే అంచనాలు భారీగా ఉంటాయి. పైగా అమరన్ కాంబోతో హీరో ధనుష్ కలిస్తే మరింత గొప్పగా సినిమా ఉంటుంది అనేది సినీ విశ్లేషకుల అభిప్రాయం. విభిన్న చిత్రాలను తీస్తున్న దర్శకుడు రాజ్ కుమార్ మరోసారి ధనుష్ కోసం ఏకంగా ఏడాది పాటు వెయిట్ చేసి మరీ ఒక మంచి కథను రెడీ చేసినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. త్వరలోనే సినిమాను అధికారికంగా ప్రకటించి, వచ్చే ఏడాది ఆరంభంలోనే షూటింగ్ ప్రారంభించే విధంగా ప్లాన్ చేస్తున్నట్లుగా కోలీవుడ్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ధనుష్ ఉన్న బిజీ షెడ్యూల్ కారణంగా ఈ సినిమా కాస్త ఆలస్యం అయ్యే అవకాశాలు లేకపోలేదు అని ఇండస్ట్రీ వర్గాల వారు, మీడియా సర్కిల్స్ వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పవర్ స్టార్ తో 'విక్రమ్' లాంటి బొమ్మ పడితే..? మరోసారి రౌడీ బేబీ సాంగ్ కావాలి ఒక వైపు అమరన్ సినిమా కోసం రాజ్ కుమార్, సాయి పల్లవి కలిసి వర్క్ చేయగా, మరో వైపు మారి 2 సినిమా కోసం ధనుష్ తో కలిసి సాయి పల్లవి వర్క్ చేసిన విషయం తెల్సిందే. మారి 2 సినిమా ఫలితంతో సంబంధం లేకుండా ఆ సినిమాలోని రౌడీ బేబీ పాట ఏ స్థాయిలో విజయాన్ని సొంతం చేసుకుందో తెలిసిందే. 2018లో వచ్చిన ఆ సినిమాలోని పాట ఇప్పటికీ యూట్యూబ్‌తో పాటు అన్ని చోట్ల మారుమ్రోగుతూనే ఉంది. ఆ పాటలో సాయి పల్లవి డాన్స్, ధనుష్ లుక్, అన్ని కూడా భలే సెట్ కావడంతో పాట సూపర్ హిట్ అయింది. ఇప్పుడు అలాంటిదే మరోటి పాట పడితే బాగుంటుందని అభిమానులు కోరుకుంటున్నారు. మరి దర్శకుడు రాజ్ కుమార్ పెరియాసామి ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడు అనేది చూడాలి. ధనుష్ నేడు తేరే ఇష్క్ మే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. మరిన్ని సినిమాలు ఆయన నుంచి రాబోతున్నాయి. 2026 చివరి వరకు రాజ్ కుమార్ దర్శకత్వంలో ధనుష్, సాయి పల్లవిల మూవీ పూర్తి అయ్యి ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# పవర్ స్టార్ తో 'విక్రమ్' లాంటి బొమ్మ పడితే..?





ఇంతకీ ఆ స్టార్ ఎవరంటే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. ఉస్తాద్ భగత్ సింగ్ తర్వాత పవన్ కళ్యాణ్ అసలైతే డైరెక్టర్ సురేందర్ రెడ్డితో ఒక సినిమా చేయాల్సి ఉంది. కూలీ ముందు వరకు లోకేష్ కనకరాజ్ ని ఒక రేంజ్ లో ఎలివేషన్స్ ఇస్తూ వచ్చిన కోలీవుడ్ మీడియా ఆ సినిమా ఆశించిన స్థాయిలో లేకపోవడంతో డిజప్పాయింట్ అయ్యారు. ఈ క్రమంలో లోకేష్ నెక్ట్ ఎవరితో చేస్తున్నాడన్న డిస్కషన్ పై కూడా రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. లోకేష్ కనకరాజ్ నెక్ట్ సినిమాకు ఛాన్స్ ఇచ్చే స్టార్ హీరో లేడంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఐతే ఈలోగా తమిళ్ నుంచి కాదు తెలుగు నుంచి ఒక స్టార్ హీరో లోకేష్ కనకరాజ్ కు ఛాన్స్ ఇస్తున్నాడన్న న్యూస్ వచ్చింది. తలైవాతో 'న్యాచురల్ బ్యూటీ'.. ఆమె ఒప్పుకుందంటే.. లోకేష్ కనకరాజ్ తో పవన్ కళ్యాణ్ సినిమా.. ఇంతకీ ఆ స్టార్ ఎవరంటే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. ఉస్తాద్ భగత్ సింగ్ తర్వాత పవన్ కళ్యాణ్ అసలైతే డైరెక్టర్ సురేందర్ రెడ్డితో ఒక సినిమా చేయాల్సి ఉంది. ఎస్.ఆర్.టి ఎంటర్టైన్మెంట్స్ ఆ మూవీ నిర్మిస్తారని తెలుస్తుంది. ఐతే ఆ ప్రాజెక్ట్ ఏమో కానీ లోకేష్ కనకరాజ్ తో పవన్ కళ్యాణ్ సినిమా అంటూ ఒక ప్రచారం జరుగుతుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ పవన్ కళ్యాణ్, లోకేష్ కాంబో సినిమాకు ప్రయత్నాలు చేస్తున్నారట. ఫ్రీగా 'రాజు వెడ్స్ రాంబాయి' టికెట్స్.. మేకర్స్ సూపర్ ప్లాన్! లోకేష్ చెప్పిన కథ నచ్చడంతో కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ ప్రొసీడ్ అవ్వమని అన్నారట. ఇక పవర్ స్టార్ కి వినిపించడం ఆయన నుంచి గ్రీన్ సిగ్నల్ తీసుకోవడం ఒక్కటే మిగిలింది. పాలిటిక్స్, సినిమాలు రెండిటినీ బ్యాలెన్స్ చేస్తూ పవన్ కళ్యాణ్ బిజీ బిజీగా ఉంటున్నారు. ఉస్తాద్ తర్వాత స్టార్ డైరెక్టర్ తోనే పవన్ సినిమా ఉంటుందని తెలుస్తుండగా అది లోకేష్ కనకరాజ్ తోనే అని కొందరు అంటున్నారు. ఎన్టీఆర్, చరణ్ తో కూడా ఛాన్స్.. లోకేష్ అంతకుముందు ప్రభాస్ తో సినిమా చేయడం ఇంట్రెస్ట్ గా ఉందని అన్నాడు. అంతేకాదు ఎన్టీఆర్, చరణ్ తో కూడా ఛాన్స్ వస్తే సినిమా చేస్తా అన్నాడు. ఐతే ఇప్పుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో సినిమాకు రెడీ అవుతున్నాడట. పవన్ కళ్యాణ్, లోకేష్ ఈ కాంబినేషన్ కుదిరితే మాత్రం తప్పకుండా ఫ్యాన్స్ కి మరో విక్రం లాంటి సినిమా ఎక్స్ పెక్ట్ చేస్తారని చెప్పొచ్చు. ఆ ద్వయానికి ఛాన్స్ ఇచ్చింది రామ్! సుజీత్ ఓజీతో పవర్ స్టార్ ఫ్యాన్స్ సూపర్ హ్యాపీగా ఉండగా లోకేష్ కి పవర్ స్టార్ ఛాన్స్ ఇస్తే మరో విక్రం సినిమా ఈసారి దానికి మించి సినిమా చేసే ప్లాన్ ఉంటుందని అంటున్నారు. మరి నిజంగానే ఈ కాంబో సెట్ అవుతుందా లేదా అన్నది చూడాలి. కూలీ తర్వాత అమీర్ ఖాన్ తో సినిమా చేయాల్సిన లోకేష్ ఆ ప్రాజెక్ట్ క్యాన్సిల్ అవ్వడంతో నెక్ట్ సినిమా హీరో వేటలో ఉన్నాడు. ఇక మరోపక్క అతను లీడ్ రోల్ లో ఒక సినిమా చేస్తున్నాడు లోకేష్. ఆ సినిమా షూటింగ్ పూర్తయ్యాక తన డైరెక్షన్ లో సినిమా మొదలు పెట్టే ఛాన్స్ ఉందని తెలుస్తుంది.